

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

శుక్రవారం 25, ఏప్రిల్ 2025 పేజీలు - 8




## వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం మార్కెట్ కమిటీ కార్యాలయం నందు మార్కెట్ ఉన్నత శ్రేణి అ'దికారి కె.శ్రీ'దర్ సమ'ంలో జరిగింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా దేశ్‌ముఖ్ రా'దిక అరుణ్‌కుమార్, వైస్ చైర్మన్‌గా ఆదూరి స్రవంతి కిషోర్‌రెడ్డి, సభ్యులుగా ముత్యాలంపాటి నాగుల్‌మీరా, బత్తుల సైదిరెడ్డి, తోడేటి శ్రీనివాసరావు, మోదాల వెంకన్న, లచ్చిమళ్ల నాగేశ్వరరావు, గజ్జెల కొండారెడ్డి, జానకిరాములు,నందిపాటి కోటయ్య ,భూక్యా రాయ్‌సాల్, చెక్కర వెంకటరెడ్డి,మట్టపల్లి వెంకట నారాయణ,గుండా శ్రీనివాసరావు,జవ్వాజి రామచంద్రయ్య ''ద్యతలు స్వీకరించారు.కార్యక్రమంలో మార్కెట్ ద్వితీయ శ్రేణి కార్యదర్శి గని, సిబ్బంది, రైస్‌మిల్లర్స్, రాజకీయ నాయకులు, రైతు ప్రతిని'దులు పాల్గొన్నారు.

# సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి

### ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి

### గ్రామ పోలీసు అధికారుల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవర్






**నల్గొండ జిల్లా బ్యూరో**

జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో గురువారం నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు మిగతా 2లో

# భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి చట్టం

### - ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

### - చట్టంలో అధికారులు తప్పు చేస్తే శాశ్వతంగా తొలగించబడతారు : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### - త్వరలో సర్వే సమస్యల పరిష్కారం కోసం లైసెన్స్డ్ సర్వేయర్ల నియామకం




మునుగోడు, మేజర్‌న్యూస్ : భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చిందని కామ్రేడ్ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని చండూరు రోడ్‌లో మనీ గార్డెన్‌లో నిర్వహించిన భూ భారతి(భూమి హక్కుల చట్టం- 2025)పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిందని, గత చట్టం ధరణిలో ఆప్పీలు చేసుకునే అవకాశం లేదని, కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. అలాంటి తప్పులన్నింటినీ సరిచేస్తూ కొత్త చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. నల్గొండ ప్రాంతంలో భూముల కోసం పోరాటం చేసిన సంఘటనలు ఉన్నాయని, భూదాన్ భూములు, దేవాదాయ భూములు, అసైన్డ్ భూములు, అన్ని రకాల భూములు నల్గొండలో ఉన్నాయని,భూములు ఎక్కువగా ఉన్నచోట సమస్యలు కూడా ఎక్కువగా ఉంటాయని, అయితే భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టాన్ని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ గతంలో ఉన్న ధరణి చట్టంలో అనేక సమస్యలను రైతులు, అధికారులు ఎదుర్కొన్నారన్నారు. వాటన్నిటిని తొలగించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం అందరితో ఆలోచించి భూ భారతి చట్టాన్ని తెచ్చిందని చెప్పారు. భూ భారతి చట్టం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని, అసైన్డ్ భూముల రెగ్యులరైజేషన్, సాదాబైనామాల సమస్యల పరిష్కారం, సరిహద్దుల వివాదాల పరిష్కారం ,మ్యుటేషన్, రిజిస్ట్రేషన్, తదితర అన్ని సమస్యలకు పరిష్కారం ఇస్తుందని అన్నారు. భూ భారతి చట్టంలో అధికారులు తప్పు చేస్తే ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించబడతారని, తిరిగి ఎలాంటి ఉద్యోగానికి తీసుకోవడం జరగదని హెచ్చరించారు. అసైన్మెంట్ భూములన్నింటిని భూ భారతిలో రెగ్యులరైజ్ చేయడానికి అవకాశం ఉందని, అయితే ఈ వెసులుబాటు ధరణిలో లేకుండేదని, రైతులు అసైన్మెంట్ ద్వారా వచ్చిన భూములను అమ్మడం, కొనడం చేయవద్దని కోరారు.గ్రామస్థాయిలో భూముల సమస్యలు తెలుసుకోవడం, రికార్డుల నిర్వహణ వంటి వాటికోసం గతంలో రెవెన్యూ వ్యవస్థ ఉండేదని, ధరణి వచ్చిన తర్వాత వీఆర్వో వ్యవస్థను తీసివేయడం జరిగిందని, తిరిగి ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం భూముల రికార్డులను సక్రమంగా నిర్వహించడం, వివాదాలను తగ్గించేందుకు ప్రతి గ్రామానికి ఒక గ్రామ పాలన అధికారులను నియమించనుందని, ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పదివేల 590 మంది గ్రామ పాలన అధికారులను నియమిస్తున్నట్లు చెప్పారు. అలాగే రైతులకు తరచూ వచ్చే సర్వే సమస్యలను పరిష్కరించేందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా 6000 మంది మిగతా 2లో

# అదనపు కలెక్టర్‌గా నారాయణ అమిత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా రాజ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ




**నల్గొండ జిల్లా బ్యూరో**

అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ నెల రోజుల పాటు సెలవులో వెళ్లడంతో రెవెన్యూ అదనపు కలెక్టర్ పూర్తి అదనపు బాధ్యతలను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌కు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బాధ్యతలను గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్‌కు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా బాధ్యతలను స్వీకరించారు. అలాగే స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్ పూర్తి అదనపు బాధ్యతలను స్వీకరించారు.



# సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి సి.సి.టి.యన్.ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతీ రోజు గ్రామానికి సందర్శించి ప్రజలతో మమేకం అవుతూ నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. కమ్మునిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవిలు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేసి దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ మౌనిక, అడిషనల్ ఎస్పీ రమేష్,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీ నారాయణ, సి.ఐ, యస్.ఐలు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పొట్టోళ్ల శ్యామ్ గౌడ్



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని రాఘవాపురం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పొట్లోళ్ల శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. 17 శాతం తేమ వచ్చిన ధాన్యన్ని వెంటనే తూకం వేయాలని అనంతరం మిల్లులకు తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బండారు ఆగమయ్య గౌడ్,మాజీ సర్పంచ్ రక్తని స్వప్నకృష్ణ,గుంటిమీది అశోక్,మాజీ ఉప సర్పంచ్ అంబాటి చంద్రయ్య,మాజీ వార్డు సభ్యులు సిద్దగోని శ్రీకాంత్ గౌడ్, మల్లేష్, మేకల కుమార్,పొట్లోళ్ల సత్యనారాయణ,బుయ్య నారాయణ,బాలయ్య, జంగయ్య, కృష్ణ,నగేష్,మల్లేష్,అజయ్,స్వామి,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి చట్టం

(మొదటిపేజీ తరువాయి)

లైసెన్సుడ్ సర్వేయర్లను నియమించబోతున్నదని, దీని ద్వారా భూములకు సంబంధించిన వివాదాలు ఏర్పడినప్పుడు సర్వే చేయించడమే కాకుండా, ఆ భూములకు మ్యాపులను ఏర్పాటు చేసి పట్టా పాస్ పుస్తకంలో వాటిని పొందుపరిచేందుకు ఒక మంచి అవకాశం ఉందని చెప్పారు. మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్టుగానే భూములకు సంబంధించిన రికార్డు ఉండే విధంగా భూమి కలిగిన ప్రతి రైతుకు భూదార్ కార్డును రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనుందని చెప్పారు. ధరణి పోర్టల్ లో అనుభవదారు కాలం లేదని, భూ భారతిలో అనుభవదారుకే ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. అయితే భూమి కబ్జాలో ఉన్నంత మాత్రాన రైతుకు హక్కు రాదని,ఫ్లో చార్ట్ తో పాటు, అన్ని రకాల డాక్యుమెంట్లు, రికార్డు ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, డిపిఆర్ఓ శ్రీనివాసులు, చండూర్ ఆర్డీవో వందనపు శ్రీదేవి, మునుగోడు తహసీల్దార్ ఏమ్ .నరేందర్,మండల అభివృద్ధి అధికారి టి.శాంతకుమారి, డిప్యూటీ తహసీల్దార్ నెలపట్ల నరేష్, మండల వ్యవసాయ అధికారి ఎస్.పద్మజ, మండలంలోని వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### మే 20న జరిగే

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### – రేగు బాల నరసింహ



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం కోరుతూ సిఐటి యు కార్యాలయం, భువనగిరిలో జాతీయ, రాష్ట్ర కార్మిక సంఘాల జిల్లా సదస్సు జరిగింది. ఈ సదస్సులో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, ఏఐటీయూసి రాష్ట్ర కార్యదర్శి యండి ఇమ్రాన్ ,బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, టియన్‌టియుసి రాష్ట్ర నాయకులు రేగు బాలనర్సింహలు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో మూడో సారీ అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తున్నదని విమర్శించారు. కార్మిక వర్గ సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాల్లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను ముందుకు తీసుకొచ్చి కార్మికులను కట్టు ఆధునిక బానిసత్వంలోకి నెట్టే కుట్ర చేస్తున్నారని దుయ్యబట్టారు. కార్మిక హక్కుల సంక్షేమాన్ని విస్మరించి 2025 -26 బడ్జెట్లో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేటాయింపులు చేసిందని నేటికి 16 లక్షల 35 వేల కోట్లు రాయితీలు ఇచ్చారని, సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టిందని విమర్శించారు. ఉపాధి నిరుద్యోగము అధిక ధరలు ఆకలి అసమానులతో ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకుండా ఈ సమస్యలను మరింత తీవ్ర రూపం దాల్చే విధంగా ఆర్థిక విధానాలను విచక్షణ రహితంగా అమలు చేస్తుందన్నారు కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు వెనుక కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు కలిసి మే 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని తెలియజేశారు. జిల్లాలో సంఘటిత, అసంఘటిత, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులందరూ మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఈ సదస్సులో కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, ఏఐటీసీయు జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, టియన్‌టియుసి రాష్ట్ర నాయకులు రేగు బాలనర్సింహ లు అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, గణపతిరెడ్డి, పొట్ట యాదమ్మ, జహంగీర్, మంచాల మధు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గన్నెబోయిన వెంకటేష్, జిల్లా నాయకులు శ్యామల శోభన్ బాబు, పబ్బాల శ్రీరాములు, బిఆర్‌టియు జిల్లా నాయకులు సట్ట విజయ్, కుక్క నరేష్, మైలారం వెంకటేష్, లింగస్వామి, ఐయన్‌టియుసి నాయకులు మంత్రి నరసింహ, పెంట సత్యనారాయణ, కోట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### భూ భారతి చట్టంపై అవగాహన సదస్సును

# రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

### ఇంఛార్జీ తహసీల్దార్ భగత్

బీబీనగర్, మేజర్,న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన తెలంగాణ భూ భారతి చట్టం 2025పై అవగాహన సదస్సు శనివారం 26వ తేదీన ఉదయం 9.30కి మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించడం జరుగుతుందని ఇంఛార్జీ తహసీల్దార్ భగత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనికుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంతరావు,వివిధ శాఖల అధికారులు హాజరుకానున్నారు అని తెలిపారు.కావున భూ భారతి చట్టం రైతుల భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని,రైతుల మేలు కొసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు కాబోతుందని,కాబట్టి మండలంలోని రైతులు అందరూ అధిక సంఖ్యలో అవగాహన సదస్సులో పాల్గొని భూ భారతి చట్టం నియమ నిబంధనలను,వాటిని అమలు పరిచే విధివిధానాలను తెలసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని,ప్రతి రైతు అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య



మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ ః పట్టణంలోని రాంనగర్ బం'దంకు చెందిన సల్ల పవన్ (22) అర్ధరాత్రి 12:30 చిల్లాపురం వాటర్ ట్యాంకు తండా సమీపంలో యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. యువకుడి ఆత్మహత్యకు సంబం'దించి వివరాలు తెలియాల్సి ఉంది.

### పర్యాటకుల మీద ఉగ్రదాడిని నిరసిస్తూ మునుగోడులో

# సిపిఎం డివైఎఫ్ఐ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

### – మరణించిన వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి

### – శాంతి భద్రతల విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి తగదు



మునుగోడు, మేజర్‌న్యూస్ : కాశ్మీర్‌లో పర్యాటకుల మీద జరిగిన ఉగ్రవాదుల దాడులను ఖండించాలని, అమాయక ప్రజల మీద ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి అన్నారు. కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడులకు నిరసనగా గురువారం మండల కేంద్రంలో డివైఎఫ్ఐ, సిపిఎం, సిఐటియు మండల కమిటీల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్ర మంను నిర్వహించారు. ఉగ్రవాద కాల్పుల్లో చనిపోయిన పర్యాటకులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వము కాశ్మీర్ ప్రజలతో పాటుగా దేశ ప్రజలకు కూడా రక్షణ కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. దేశంలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని ఉగ్రవాదం మీద ఉక్కు పాదం మోపుతామని, దేశంలో ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకుంటున్నామని మోడీ, అమిత్ షాలు గొప్పలు చెబుతున్నారు తప్ప ఆచరణకు ఆమడ దూరంలో వారి ఆలోచనలు ఉన్నాయని ఎద్దేవ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, ప్రాణ నష్టాలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం రక్షణ చర్యలు తీసుకోవాలని, కాశ్మీర్లో శాంతి నెలకొల్పాలని ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, సిఐటియు చండూరు మండల కన్వీనర్ జేరిపోతుల ధనుంజయ, సిపిఎం మండల కమిటీ సభ్యులు వడ్లమూడి హనుమయ్య, యాసరాని శ్రీను, మిరియాల భరత్, కొంక రాజయ్య, దేవగోని రాజు, కాంతయ్య,డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి నరేష్, టౌన్ కార్యదర్శి యాట శ్రీకాంత్, నాయకులు నారగోని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో సిబ్బంది అలసత్వం ప్రదర్శించరాదు

## డీఆర్డీఏ పిడి వై.శేఖర్ రెడ్డి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆకస్మిక తనిఖీ



మునుగోడు, మేజర్‌న్యూస్ : ధాన్యం కొనుగోలులో సిబ్బంది అలసత్వం ప్రదర్శించరాదనీ డీఆర్డీఏ పిడి వై.శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొంపెల్లి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కొనుగోలు అయిన ధాన్యాన్ని వెను వెంటనే లారీలలో ఎగుమతి చేయాల న్నారు. అక్కడే ఉన్న రైతుల తోటి మాట్లాడీనారు. తాలు ఉంటే తప్పకుండా తూర్పార పట్టిన తర్వాతే ధాన్యం కొనుగోలు చేయాలనీ సిబ్బందికి సూచించారు. కోనుగోలు చేసిన ధాన్యం బిల్లులను యాగంటి వేసి రైతులకు త్వరగా అమౌంట్ అందే విధంగా చూడాలన్నారు. ఆయన వెంట ఐకెపి ఎపిఎం డి.మైసేశ్వరరావు, సిసి అంజయ్య, గ్రామ సంఘం అధ్యక్షురాలు జీడిమడ్ల లావణ్య,పద్మలు ఉన్నారు.

# టీ తాగుతూ సరదాగా రాజన్న ముచ్చట్లు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో నిర్వహించిన నూతన చట్టం భూ భారతి అవగాహన కార్యక్రమం అనంతరం తిరుగు ప్రయాణంలో మర్రిగూడలో టీ స్టాండు దగ్గర పార్టీ నాయకులతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి టీ తాగుతూ సరదాగా ముచ్చటించారు. పార్టీ నాయకుల కార్యకర్తల కష్టసుఖాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కొందరు భూ సమస్యల గురించి వినతి పత్రం రాజన్నకు అందజేశారు. మంత్రి హెూదాలో మర్రిగూడ లో ఇదే టీ స్టాండులో టీ తాగాలని కొందరు అనడంతో అక్కడ చిరునవ్వులు వెల్లి విరిసాయి. ఆయన వెంట నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ , మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, అజిలాపురం మాజీ సర్పంచ్ దండేటికర్ అనసూయ అంజయ్య, జమ్ముల వెంకటేష్ గౌడ్, వంపు వెంకట్, గొట్టిముక్కుల దేవేందర్, మల్కాజి తదితరులు ఉన్నారు.

# యెల్లంల సంజీవరెడ్డి “చేయూత“

భువనగిరి, మేజర్‌న్యూస్ : ఒకవైపు ప్రజాసేవ చేస్తూనే, మరోవైపు పేద ప్రజలకు తన బాధ్యతగా “ చేయూత”ని అందిస్తున్న గొప్ప రాజకీయ నాయకుడు యెల్లంల సంజీవరెడ్డి. అందులో భాగంగానే మోటకొండూరు మండలంలోని తెర్యాల గ్రామనికి చెందిన నల్ల కృష్ణవేణి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి 5000/- రూ,,ఆర్థిక సహాయంను అందించినారు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో తన వెంట తెర్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పంజల రాజు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బొంగు పుల్లయ్య, వాకిటి విమల,ఇరుకుల సునీత, నల్ల



యాదగిరి,భూరెడ్డి సుధాకర్ రెడ్డి, మంత్రి శంకరయ్య,పంజల రామనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారికి ఏకాదశి సందర్భంగా నవ కలుష పంచామృతాభిషేకం



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారికి ఏకాదశి సందర్భంగా నవ కలుష పంచామృతాభిషేకాన్ని అర్చక స్వాములు నిర్వహించారు. అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు సుగంధ భరిత పుష్పమాలలను,పట్టు పితాంబరాలను మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య తీసుకొని వచ్చి శ్రీ స్వామివారికి తోమాల సేవలో పుష్పమాలలను మరియు మెల్ చాట్ వస్త్ర సేవలో పట్టు వస్త్రములు సమర్పించడం జరిగింది.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం శ్రీ సుదర్శన నారసింహ హవనం నిర్వహించారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం.స్వామివారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది.అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని,లడ్డు,వడ, తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. వేదమంత్రోచ్ఛారణలతో అర్చించి కర్పూరమంగళ హారతులు సమర్పిం చారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో,పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహెూత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహెూత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని ఆర్చించి కర్పూర మంగళహా రతులు సమర్పించారు.భక్తులు శ్రీవారిని నయనానందకరంగా దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ఆలయ పునర్నిర్మాణ కమిటీ రద్దు

## – చైర్మన్ చాగంటి సురేష్

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని శ్రీ సీతా రామాంజనేయ సహిత సంతోషిమాత దేవాలయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీతా రాముల వారి కళ్యాణం మరియు హనుమాన్ జయంతి కార్యక్రమాలు ఘనంగా జరిగినను కొన్ని విషయాలలో జరిగిన లోటుపాట్లపై చర్చించారు. అలాగే ఆలయం భక్తుల సహాయ సహకారాలతో అద్భుతంగా రూపుదిద్దుకున్న విషయంలో



భక్తుల సహకారాన్ని అభినందిస్తూ ఆలయం భవిష్యత్తు కార్యాచరణ అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకుఆలయ కమిటీ ఉన్నందున పునర్నిర్మాణ కమిటీని రద్దు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తీర్మానించడం జరిగినది. ఇట్టి విషయమును అధికారి కంగా పునర్నిర్మాణ కమిటీని రద్దు చేస్తున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ శాగంటి సురేష్ ప్రకటించారు. భవిష్యత్తులో ఆలయంలో జరిగే నిర్మాణాలు అన్ని కూడా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలియజేశారు. భక్తులు ఆలయానికి ధన వస్తు రూపేనా ఇచ్చే కానుకలు ఆలయ కమిటీ సభ్యులను, లేక ఈవో గారిని సంప్రదించి ఇవ్వవలసినదిగా కమిటీ కోరనైనది. ఈ సమావేశంలో ఆలయ పురోహితులు వెంకటేశ్వర్లు, వినయ్ శాస్త్రి, ఆలయ ధర్మకర్తలు నాగారం శంకర్,పల్లెపాటి రామాంజనేయులు, వడిచర్ల మల్లేష్ యాదవ్,గుర్రం ప్రమీల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# తల్లిదండ్రుల కంట కన్నీరు పిల్లలకు శాపమే

## మల్లాపురంలో టాస్కాకు జైకొట్టిన వయోధికులు

## అవగాహన కల్పించిన అధ్యక్షుడు

## ముదుంబై జయమోహనా చార్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : స్త్రీ కంట కన్నీరు సమాజానికి ఎంత అనర్థమో తల్లిదండ్రుల కంట కన్నీరు పిల్లలకు శాపమే అవుతుందని యాదగిరిగుట్ట టాస్కా (తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్) మండల అధ్యక్షుడు ముదుంబై జయమోహనా చార్య ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధుల ఆశీస్సులు, అనుభవం ఉత్తమ జీవిత మార్గానికి దోహద పడుతుందన్నారు. గురువారం మండలంలోని మల్లాపురం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ వయోధికులతో కలిసి టాస్కా ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. సాలూరు స్వామి, పెద్దమ్మల రాములు, కర్రె సత్తయ్య, కె సత్తయ్య, జీ గీరెడ్డి ధర్మారెడ్డి, ఒగ్గు స్వామి, అంకం పెంటయ్య, సుశీల, గౌడ శ్రీశైలం, కె రామచంద్రం, జీ చొక్కారెడ్డి తదితర వయోధికులతో పాటు టాస్కా సభ్యులు డాక్టర్ రాగి సహదేవ్, నూకల సుధాకర్ రెడ్డి, గుంటి యాదగిరి, గుండ్లపల్లి మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.

# నియామక పత్రములు అందజేత

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గురువారం అఖిల భారత యాదవ మహా సభ తెలంగాణ రాష్ట్ర మహిళా అదక్షురాలు శ్రీమతి శ్రీ బొంతు శ్రీదేవి యాదవ్ వారి స్వగృహం బంజర హిల్స్ లో యాదాద్రి భువనగిరి జిల్లా అఖిల భారత యాదవ మహా సభ జిల్లా అధ్యక్షురాలు గా నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, అఖిల భారత యాదవ మహా సభ జిల్లా ప్రధాన కార్యదర్శి గా కన్యబోయిన జ్యోతి బలరాం యాదవ్ గారులను నియమించి వారికి నియామక పత్రాలు అఖిలభారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి బొంతు శ్రీదేవి చేతులమీదుగా వీరికి నియామక పత్రం లు అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహా సభ యద్యాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సుక్కల సత్యం యాదవ్,యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండేబోయిన అయోధ్య యాదవ్ అఖిల భారత యాదవ మహా సభ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎడుమేకల అశోక్ యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# కాశ్మీర్‌లో హిందువుల పై దాడులకు నిరసనగా నిరసన కార్యక్రమాలు





డిండి, మేజర్‌న్యూస్ ; జమ్మూకాశ్మీర్‌లో హిందువులపై పాకిస్తాన్ ఉగ్రవాదుల పైశాచిక దాడులకు నిరసనగా బుదవారం రాత్రి బాజాపా మండల పార్టి ఆద్వర్యంలో హైద్రాబాద్ శ్రీశైలం ప్రదాన రహదారి, రాజీవ్‌చౌక్ వద్ద కోవ్వోత్తుల ర్యాళి, నిరసన కార్యక్రమం చేపట్యారు. ఈ సందర్బంగా బాజాపా దేవరకొండ నియోజవర్గ కన్వినర్ ఆమనగంటి కృష్ణ, మండల పార్టి అధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు నక్క వెంకటేశ్ యాదవ్‌లు మాట్లాడుతు, దాడులకు కారణమైన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని, పాకిస్తాన్ ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చేప్పాలని డడిమాండ చేశారు,ఈ సందర్బంగా దాడుకుల నిరసనగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో డిండి మాజి ఎమ్‌పిటిసి రాదికాకృష్ణ,ఎలకుర్తి జైపాల్, సికారు సైద, రమేష్, అంజి తదితరులు పాల్గోన్నారు.

**మునుగోడు :** పహల్గాం ఉగ్రదాడి పిరికిపందల చర్య అని బీజేపీ మండల పార్టీ



ఉపాధ్యక్షులు విరమళ్ళ సురేష్ అన్నారు. మంగళవారం జమ్మూ కాశ్మీర్‌లో "పహల్గాం"పాకిస్తాన్ ఉగ్రముఖలు జరిపిన కాల్పుల్లో 28 మంది పర్యాటకులు సామాన్య ప్రజలు చనిపోవడాన్ని నిరసిస్తూ బుధవారం రాత్రి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మునుగోడు మండలం కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో అమరులైన వారికి అశ్రునివాళి అర్పిస్తూ కొవ్వొత్తి ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాక్షస ఆనందం పొందుతున్న పాకిస్తాన్ తీవ్రవాదుల్లారా మీరు తీసిన అమాయక ప్రజల ప్రాణాల ఫలితం ఊరికే పోదనీ ఇంతకు ఇంత అనుభవిస్తారనీ మండి పడ్డారు.కాల్పుల్లో గాయపడిన వారు తొందరగా కోలుకోవాలనీ,మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థించారు.అనంతరం పాకిస్తాన్ జెండాను తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యదర్శి వేదాంతం గోపీనాథ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పుల్కరం సైదులు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి నరసింహ, మండల ప్రధాన కార్యదర్శి మొగుదల శంభు గౌడ్ ,ఎస్సీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శంకర్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు నాంపల్లి మహేష్, మండల కార్యదర్శి జీడిమెట్ల జానీ ,మండల కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి దేశీడి వెంకన్న గౌడ్, బీజేవైఎం సోషల్ మీడియా కన్వీనర్ జుట్టు అనిల్, భూతు అధ్యక్షులు అనంత నాగేష్, అనంత సాయి, వేముల శ్రీరంగం, సూర శ్రీశైలం, మాధగోని స్వామి, కారింగు అనిల్ మణిదీప్, భీ.మహేష్, భి.సందీప్, ఎం.రాజు, భి.శివన్, ప్రనణ్ నాని తదితరులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** గురువారం యాదగిరిగుట్టపట్టణంలో విశ్వహిందూ పరిషత్



బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిన్న కాశ్మీర్లో చనిపోయినటువంటి హిందు వుల ఆత్మకు శాంతి కలగాలని సింహద్వారం దగ్గర నుండి అమరుల స్థూపం వరకు కొవ్వొత్తుల ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు రాఘవుల సాయికిరణ్ మాట్లాడుతూ హిందూ జాతి మీద జరిగిన దాడి అంతేకా కుండా కేవలం ఒక మతం మీద పాకిస్తాన్ ఉగ్రవాలు దాడి జరపడం జరిగింది. ఉగ్రవాదానికి మతం లేదు అన్నోళ్లు ఇపుడు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. కాశ్మీర్‌లో ఉన్నటువంటి ఉగ్రముగల కూడా మద్దతు ఉంది. మీరు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హరీష్ , కౌన్సిలర్ గౌలీకర్ రాజేష్, కర్రే ప్రవీణ్ , భాను ప్రసాద్, దుసరి ప్రవీణ్, బండి అనిల్, అశోక్, చంద్రమౌళి, కార్తీక్, జిల్లా భాను, మధు, శివ, చందు, అజయ్, అనిల్, శ్యామ్ సుందర్, లెంకలపల్లి శ్రీను, మిర్యాల కృష్ణ, మహేష్, శ్రీశైలం, కిరణ్, శ్రవణ్ పట్టణంలోని యువత, ప్రజలు పాల్గొన్నారు.

**కోదాడ :** జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడికి



నిరసనగా కోదాడ పట్టణంలో ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రధాన రహదారిపై బస్టాండ్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి శాంతి యుతంగా ర్యాలీ తీసి అమరులైన భారత పౌరుల ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు. ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పందిరి నాగిరెడ్డి,బడుగుల సైదులు, పంది తిరపయ్య, ముత్తవరపు రామారావు, హరికిషన్, సలీం షరీఫ్, నరసింహారావు, ఉదయగిరి,ఖాజా మియా, జానకిరామ్, బాబు, జివిఎన్ రెడ్డి, గోదేశీ రామారావు, రామ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** జమ్ముూకాశ్మీర్ లోని పహల్ గాంలో టూరిస్టులపై జరిగిన ఉగ్రవాదుల



దాడులను ఖండిస్తూ గురువారం నాడు కోదాడ కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపి, ఉగ్రదాడుల్లో మరణించి వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ అకారణంగా అమాయక టూరిస్టులపై ఉగ్రవాదులు దాడినీ ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. ప్రశాంత జమ్మూకాశ్మీర్‌లో పెరిగిన టూరిజంను దెబ్బతీయడానికి, ఉగ్రవాద మూకలు వికృతంగా వ్యహరించారన్నారు. ఉగ్రవాదుల దాడులలో మరణించిన మృతుల కు ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, జాయింట్ సెక్రటరీ నయీమ్, కోశాధికారి కోడూరు వెంకటేశ్వరరావు, లైబ్రరీ సెక్రటరీ బండారు రమేష్, సీనియర్ న్యాయవాదులు, మేకల వెంకటరావు, పాలేటి నాగేశ్వరరావు, వేజల్ల రంగారావు,రంజాన్ పాషా, శరత్ బాబు, ఈదుల కృష్ణయ్య,రామిరెడ్డి, గట్ల నర్సింహారావు, బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు యడ్లపల్లి వెంకటేశ్వరరావు, వి.ధనలక్ష్మి,హుస్సేన్, సామ నవీన్, చలం, కె.మురళి, కరీం,ఎం.రాజారాం, ఎం.రామకృష్ణ,ముల్క వెంకటరెడ్డి, నాగు ల్ మీరా, హేమలత,బెల్లంకొండ గోవర్ధన్,పెద్దబ్బాయ్,రాజు,కె.శరత్ కుమార్ పాల్గొన్నారు.

# గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో సన్మానం

చౌటుప్పల్,మేజర్‌న్యూస్ః స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా, డైరక్టర్‌గా ఇటీవల నియామకం అయిన ఉబ్బు వెంకటయ్య, ఆకుల ఇంద్రసేనారెడ్డి, పబ్బు శ్రీకాంత్‌గౌడ్‌లతో పాటు ఇటీవల పదవి విరమణ పొందిన ఎం.వి చారి,ార్ కౌన్సిల్ చైర్మన్‌గా ఎన్నికైనాల్యం వెంకటచలపతిలను గ్రామీణ కళల పరిరోణ సేవా సమితి ఆ'ద్వర్యంలో గురువారం ఘనంగా శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో సమితి వ్యవస్థాపక అ'ద్యసులు ముప్పిడి సైదులుగౌడ్, అ'ద్యసులు కిష్టయ్య, గౌరవ సలహాదారులు దొడ్డి రాములు, డైరక్టర్ోడిగే ప్రభాకర్, కురుమిద్దె గోపాల్ పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు అండగా ఉంటున్న పోలిశెట్టి అనిల్ కుమార్




భువనగిరి, మేజర్‌న్యూస్ : రాజకీయ నాయకుడే కాక, తన కాలనీలోని పేద ప్రజల తో పాటు ఇతరులకు కూడా, తాను ఏర్పాటు చేసి, సేవలు అందిస్తున్న "పోలిశెట్టి ఫౌండేషన్" ద్వారా అందరకు చేయూతనిస్తున్న ప్రజా నాయకుడు, సామాజికవేత్త పోలిశెట్టి అనిల్ కుమార్. అందులో భాగంగా భువనగిరి పట్టణం అర్బన్ కాలనీకి చెందిన పల్లెపు పద్మ -ఎల్లష్ కూతురు మలేశ్వరి వివహానికి పోలిశెట్టి అనిల్ కుమార్, మాజీ కౌన్సిలర్ మాజీ జిల్లా గ్రంథలయ డైరెక్టర్ పోలిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ అట్టి వివాహానికి హాజరై నూతన వధూవరులను పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా 5116/- రూపాయల కానుక ను అందించినారు. అ లాగే పేదింటి కుటుంబంలకు అన్ని విధాలా అండగా ఉంటానని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎల్లయ్య,వెంకటేష్,ప్రసాద్,శ్రీను,రాజు పాల్గొనడం జరిగింది.

# సిసి కేంద్రాల వద్ద రైతులకు వసతులు కల్పించాలి

## టెంటు, మంచినీటి సౌకర్యం ఎర్పాటుచేయాలి

## సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దీన్



డిండి, మేజర్‌న్యూస్ ; ప్రభుత్వం రైతుల శ్రేయస్ కోసం మండలంలో నిర్వహిస్తున్న దాన్యం కొనుగోల్ కేంద్రాల వద్ద రైతులకు సరిపడ కనీస వసతులు ఎర్పాటు చేయాలనిసిపిఐ రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్ అన్నారు. ఆయన గురువారం మండల కేంద్రంలో విలేక్లతో మాట్లాడుతు, ముఖ్యంగా ఎండ తిత్రవత ఎక్కువగా వున్నందున తక్షణమే ఆయా సిసి కేంద్రాల వద్ద రైతులకు సరిపడ టెంటులు, మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. వ్యవసాయాధికారులు నిత్యం కేంద్రాలను సందర్శించుతు, రైతులకు తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని, ఆకాల వర్షాలకు దాన్యం తడవకుండా గతు జాగ్రత్తలు తీసుకొవాలని డిమాండ్‌చేశారు. దాన్యం నిల్వ వుండకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని, రైతులకు ఏ లాంటి ఇబ్బందులు కల్గకుండా చూడాలని కోరారు. ఉపాదిహామి పనులు జరిగే చోటకూడా తగిన విదంగా మంచినీటి సౌకర్యం, నీడను కల్పించాలని కోరారు.

# మేడేను విజయవంతం చేయాలి

## – ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్ర'దాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః మే 1న జరిగే మేడే కార్యక్రమాలను జయప్రదం చేయాలని, మే 6వ తేదీన సూర్యాపేట జిల్లాలో ఆల్‌ట్రేడ్ యూనియన్ల సదస్సును విజయవంతం చేయాలని ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్ర'దాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ కోరారు.గురువారం పట్టణంలోని ఇందిరా భవన్‌లో నియోజకవర్గ ఐఎన్‌టియూసి కౌన్సిల్ సమావేశం నియోజకవర్గ అ'ద్యసులు గురవయ్య అ'ద్యతన జరిగింది. ఈ సందర్భంగా నాగన్నగౌడ్ మాట్లాడుతూ మేడే నాడు ఎలా వ్యవహరించాలి అనే అంశంపై కార్మిక సంఘాల నాయకులకు దిశ నిదర్దేశం చేశారు. కార్మికుల జెండా పండుగ రోజున మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కార్మిక జెండాను ఎగురవేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అ'ద్యసులు తన్నీరు మల్లిఖార్జున్‌రావు, సీనియర్ నాయకులు శివారెడ్డి, మేకల నాగేశ్వరరావు, చిట్యాల అమర్‌నా'ద్‌రెడ్డి, మేళ్లచెర్వు ముక్కంటి, పాశం రామరాజు, గల్లా వెంకటేశ్వర్లు,ె ల్లంకొండ శ్రీనివాస్, సలిగంటి జానయ్య, యడవెల్లి వీరాబు, చప్పిడి సావిత్రి, గడ్డం వెంకటమ్మ, గోపి, వల్లపుదాసు రాజు, కోనుగంటి వెంకటరెడ్డి, కత్తుల రవీందర్, రాము, ాలకష్ణ పాల్గొన్నారు.

### ఇంటర్మీడియట్ ఫలితాలలో

## ప్రభంజనం సృష్టించిన బొత్తలపాలెం మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు






దామరచర్ల, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినటువంటి ఇంటర్మీడియట్ ఫలితాలలో బొత్తలపాలెం మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించడం జరిగింది. మోడల్ జూనియర్ కళాశాల టాపర్లుగా మొదటి సంవత్సర బైపిసి విభాగంలో పోలేపల్లి సౌశీల్య రాణి 433/470, ద్వితీయ సంవత్సర బైపిసి విభాగంలో జటావత్ రాజేశ్వరి 912/1000 సాధించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ పోతురాజు నరహరి తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల అభినందన సమావేశంలో ప్రిన్సిపాల్ పోతురాజు నరహరి మాట్లాడుతూ, పటిష్టమైన ప్రణాలిక, తల్లిదండ్రుల సహకారం విద్యార్థుల శ్రమకు తగ్గ ఫలితాలు వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా తమ ఉపాధ్యాయుల బృందం యొక్క సమిష్టి కృషి అభినందనీయమన్నారు. మార్కులు సాధించిన విద్యార్థులు బైపిసి ద్వితీయ సంవత్సర భాగంలో కె.అనిల్:869, ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విభాగంలో జీ.పూజిత:881, ఎస్.తనూజ:869 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం బైపిసి విభాగంలో, కె.జనని:381, మొదటి సంవత్సరం ఎంపీసీ భాగంలో ఎల్.రాహుల్:399, ఎన్.స్రవంతి:381 మార్కులు సాధించారు. ఈ అభినందన కార్యక్రమంలో మొదటి సంవత్సరం బైపిసి విభాగంలో అత్యధిక మార్కులు సాధించిన పోలేపల్లి సౌశీల్య రాణికి ఉపాధ్యాయులు జెపి.విద్యాసాగర్, కవిత,దుర్గ మొదలగువారు 2116 / నగదును బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఎండి.అయాజ్, భాస్కర్, రాజు, రాము, శ్రీను నాయక్, హుస్సేన్, ప్రసాద్, అనిత, బాబ్ల, యాదగిరి, సఫీనా, రవికాంత్ సమీనా, శ్రవణ్, సతీష్, రహీం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాటసారులకు మజ్జిగ పంపిణీ



చిట్యాల, మేజర్‌న్యూస్ : శ్రీ సత్యసాయి ఆరాధన సందర్భంగా చిట్యాలలోని శ్రీసత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో గురువారం బాటసారులకు మజ్జిగ ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా సభ్యులు మాట్లాడుతూ వివిధ పనులపై వెళ్లే బాటసారులకు ఎండ నుండి ఉపశమనం కలిగేలా మజ్జిగను పంపిణీ చేశామన్నారు. దాహార్తిని తీర్చడం మంచి కార్యమని, సత్యసాయిబాబా సేవకార్యక్రమాలను చేస్తూ సేవకులను, భక్తులను కూడా సేవలు చేయాలని సూచించారని అయన చూపిన మార్గం లో తాము పయనిస్తున్నామన్నారు. మజ్జిగ తాగడం వల్ల ఎండ నుండి వేడిని తగ్గించి ఆరోగ్యం గా ఉండేలా చేస్తుందన్నారు. కార్యక్రమం లో చందా నాగలక్ష్మి, పద్మజ, జ్యోతి, జయ స్పందన, పద్మ, విజయ, జనమ్మ,రేగొండ చక్రమ్మ,రేగొండ వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మి రామిరెడ్డిని సన్మానించడం చిట్యాల రెడ్డి సంఘం




చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన గుమ్మి రామిరెడ్డి ఇటీవల క్రెడాయ్ జాతీయ కార్యవర్గ ప్రెసిడెంట్ ఎలెక్ట్‌గా ఎన్నికైన సందర్భంగా గురువారం హైదరాబాద్ కొండాపూర్‌లోని కార్యాలయంలో చిట్యాల రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల రెడ్డి సంఘం అధ్యక్షుడు బొబ్బలి శివ శంకర్ రెడ్డి రెడ్డి, సంఘం నాయకులు కోమటిరెడ్డి రామిరెడ్డి, వరకాంతం నరేందర్ రెడ్డి, కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, ముప్పా శ్రీనివాస రెడ్డి, కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి, కాకులారపు బొర్రారెడ్డి, గంటా శ్రీనివాస్ రెడ్డి, కొనతం సత్తిరెడ్డి, ఏనుగు సుధాకర్ రెడ్డి, యాస సంజీవరెడ్డి పాల్గొన్నారు.

### కెసిఆర్ ఇప్పటికైనా

## ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పాలి



వలిగొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడి త్యాగాలు చేసిన ఉద్యమకారులను గతంలో మర్చిపోయిన మాట వాస్తవమేనని కానీ వారిని గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని కెసిఆర్ 27న జరిగే ప్లీనరీలో.ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఉద్యమకారుల త్యాగాలతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఉద్యమకారులను అమరులను 10 సంవత్సరాల కాలంలో అనేక రకాలుగా అవమానాలు గురి చేశారని అలాంటి తప్పిదం మళ్లీ జరగనివ్వమని బిఆర్ఎస్ పార్టీ అధికారంలో రాగానే వెంటనే నెలరోజుల్లో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటిస్తే అధికారంలోకి వస్తుండొచ్చు అని కానీ మళ్ళీ ఆయన విర్రవీగి ఉద్యమకారుల గురించి ప్రకటన చేయకపోతే మరో 20 సంవత్సరాలు అయినా అధికారంలోకి రావడం కల. కల.లాగానే మిగిలిపోతుందని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించింది కూడా ఉద్యమకారులు అనే సంగతి గుర్తించుకోవాలని అన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ ఉద్యమకారుల పట్ల నిర్లక్ష్యం చేసినందుకు తప్పును ఒప్పుకుంటూ ఉద్యమకారులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

### చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్

## ఉప్పరపోయిన నరసింహకు ఘన సన్మానం



చండూరు, మేజర్‌న్యూస్ : మున్సిపల్ కేంద్రానికి చెందిన. నాయకులు చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నరసింహులునూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యవ్యవసాయ గండూరి జనార్ధన్, బొమ్మ కంటి పెద్ద సత్యనారాయణ. గంట పెద్ద యాదగిరి, బొమ్మ కంటి మల్లేష్. ఏకాలపు ఆంజనేయులు, బొమ్మకంటిచిన్న సత్యనారాయణ, శేఖర్, బొమ్మకంటి ప్రసాద్, బొమ్మకంటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఆలయంలో ఏకాదశి లక్ష పుష్పార్చన పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఏకాదశి పర్వదినాన్నిపురస్కరించుకుని గురువారం యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు.సుమారు గంట పాటు, ఆలయ అర్చకులు ప్రధాన ఆలయంలోని ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం చేపట్టారు. వేదపండితుల, వేద మంత్రోచ్ఛారణ చేత, సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను ఆలయ ప్రధాన అర్చకులుతెలియజేశారు.ఈకార్యక్రమంలో ఆలయ ఈవో ఎ.భాస్కరరావు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో కుటుంబ సభ్యులతో కలసి మొక్కులు చెల్లించుకున్నారు.

## చలిమెడలో బిఆర్ఎస్ రజతోత్సవ వాల్ పోస్టర్లు ఆవిష్కరణ



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చల్మెడ గ్రామంలో ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయడానికి గురువారం చలిమేడ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేసీఆర్ బహిరంగ సభ వాలు పోస్టర్లను విడుదల చేసినారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ గ్రామ గౌరవ అధ్యక్షులు వనం అశోక్, గ్రామ శాఖ కన్వీనర్ గాదపాక సుధాకర్, ప్రధాన కార్యదర్శి వీరమల్ల యాదయ్య లు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ సభకు గ్రామం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను ముంచిందనీ విమర్శించారు. కేసీఆర్ పాలనలో చలిమేడ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, వాటర్ ఫిల్టర్ మిషన్లు, ఎల్ఓసి సీఎం రిలీఫ్ ఫండ్ ,కళ్యాణ్ లక్ష్మి చెక్కులు, సంక్షేమం, అభివృద్ధి కేసీఆర్ మరియు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలోనే గ్రామం అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వనం శేఖర్, దొంతరిగొని రాజు,గాదపాక ఎల్లయ్య, గంగనబోయిన శంకర్, చాపల లింగస్వామి, గాదపాక అంజయ్య, ముంత సైదులు తదుపరులు పాల్గొన్నారు.

## నేడు లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ః ఈ నెల 25న పట్టణంలోని స్టార్ హాస్పటల్‌లో ఉచిత గుండె,గ్యాస్ట్రో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లే అ'ద్యుడు రామస్వామి గురువారం తెలిపారు. మిర్యాలగూడ జ్యోతి హాస్పటల్ డాక్టర్ మువ్వా రామారావు సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ కార్డు, తెల్లరేషన్‌కార్డు ఉన్న వారికి ఉచితంగా గుండె చికిత్స పరో'లు చేయనున్నట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# కోదాడ బాపూజీ గ్రంధాలయం ఎదుట బీఈడీ అభ్యర్థుల ఆందోళన



కోదాడ, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ ఖాళీల భర్తీలో స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని బిఈడి అభ్యర్థు లు ఆవేదన వ్యక్తం చేశారు. కోదాడ పట్టణంలోని బాపూజి శాఖ గ్రంధాలయం ఎదుట గురువారం పదోన్నతుల ప్రక్రియకు వ్యతిరేకంగా అభ్యర్థులు నిరసనకు దిగారు. సీనియర్ ఎస్జీటీ టీచర్లకు 70శాతం మేరా పదోన్నతులు కల్పించడంతో బీఈడి అభ్యర్థులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. టీచర్ పోస్టుల ఖాళీలాల్లో 30 శాతం మాత్రమే నేరుగా భర్తీ చేస్తూ, 70 శాతం ఖాళీలు పదోన్నతులు కల్పిస్తుండం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ రాష్ట్రంతో సహా ఇతర రాష్ట్రాల మాదిరిగా 70 శాతం స్కూల్ అసిస్టెంట్ పోస్టులను బీఈడీ అభ్యర్థులతోనే నింపుతున్నట్లుగా మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని కోరారు. పదోన్నతుల అంశంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుని బీఈడీ అభ్యర్థులకు న్యాయం చేయాలన్నారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. బీఈడీ అభ్యర్థులు రాంబాబు, శ్రీను, సందీప్, నరేష్, శోభ, సారిక, సుమ, తులసి, రమేష్ శ్రీరాములు, శ్రీకాంత్, రామారావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు భూ భారతితోనే పరిష్కారం

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ భూ సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూ భారతి చట్టంతోనే పరిష్కారం అవుతాయని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనవరి 4 న భూభారతి చట్టం తీసుకురావడం జరిగిందని,ఏప్రిల్ 14 న అంబేద్కర్



జయంతి సందర్భంగా భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి చట్టం తీసుకురావడంతో తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలు మరింత పెరిగాయన్నారు. ప్రతిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణి చట్టాన్ని బంగాళా ఖాతంలో వేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చిందని అన్నారు. భూ భారతి చట్టం వల్ల ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. 18 రాష్ట్రాల్లో భూ సమస్యలకు పరిష్కరించే చట్టాలన్నిటిని పరిశీలించి తెలంగాణ రాష్ట్రంలో భూ భారతి చట్టాన్ని అమలులోకి తీసుకురావడం జరిగిందన్నారు. భూభారతి చట్టం ప్రతి ఒక్కరికి చాలా ఉపయోగపడుతుం దని భూ సమస్యలన్నిటికీ పరిష్కారం చూపే విధంగా ఉంటుందని భూభారతి చట్టాన్ని కొనియాడారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విధంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుతు ప్రజల ఆదరణ పొందుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రాజీవ్ యువ వికాసం కింద యువతకు ఉపాధి, సన్న బియ్యం, మహిళలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మంచి పాలన అందించే విధంగా ఈ ప్రభుత్వంకృషి చేస్తుందని అన్నారు. భూభారతి చట్టం పైలెట్ ప్రాజెక్టుగా భువనగిరి నియోజకవర్గం లోని పోచంపల్లి మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా 67 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మరియు 25 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు. అనంతరము మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామంలో తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులు మొగిలిపాక పుష్ప వారి కుమారుడు అనిల్ ఇంట్లో ఆయన సన్న బియ్యం అన్నంతో సహపంక్తి బోజనం చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, స్పెషల్ ఆఫీసర్ రమణి, మండల వ్యవసాయ అధికారి శైలజ,పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, ఇంచార్జ్ తహసిల్దార్ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు తడక వెంక టేశం, పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్ది అంజిరెడ్డి, కుక్క దానయ్య,సుర్వి వెంకటేశం, మర్రి రాజిరెడ్డి, ఎమ్మార్వై వెంకట్ రెడ్డి, పోచంపల్లి బ్యాంకు చైర్మన్ తడక రమేష్, నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, కాసుల అంజ య్య, ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, ఫకీరు నర్సిరెడ్డి, ఏర్పుల శ్రీనివాస్, గునిగంటి వెంకటేష్, కుక్క కుమార్, అరుణ్, చేరాల మహేందర్, మహేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం

## శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : భూభారత్ చట్టంతో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన ప్రతిష్టాత్మక భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి మండల కేంద్రంలో ఉన్న గుమ్మకొండ కొండల్ రెడ్డి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత ప్రభుత్వం రాత్రికి రాత్రే ఏకపక్షంగా ధరణి పోర్టల్ తీసుకువచ్చిందని, దీనివల్ల ఎంతోమంది రైతులు వారి సమస్యలను పరిష్కరించుకోలేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. భూమికి ,రైతుకు అవినాభావ సంబంధం ఉంటుందని, భూమిని నమ్ముకొని దేశంలో ఎంతోమంది బ్రతుకుతున్నారని, అలాంటి భూములకు సంబంధించిన సమస్యలను తీర్చడంలో గత ప్రభుత్వం రైతులకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. ధరణి పోర్టల్ కొద్దిమందిని మాత్రమే దృష్టిలో పెట్టుకుని చేసిందని, తమ ప్రభుత్వం వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా భూ భారతి వంటి విప్లవాత్మక చట్టాన్ని తెచ్చింది అన్నారు. భూ భారతి వల్ల 99% సమస్యలు తహసిల్దార్, ఆర్డీవో స్థాయిలో పరిష్కరించేలా అధికార వికేంద్రీకరణ చేయడం జరిగిందని తెలిపారు. భూముల విషయంలో అన్యాయం జరిగితే సహించేది లేదని, ఎక్కడైనా భూముల విషయంలో రైతులకు అన్యాయం





జరిగినట్లయితే తమ దగ్గరకు రావాలని ఆయన పిలుపునిచ్చారు .రాబోయే రోజుల్లో భూ భారతి చట్టంలో మరిన్ని వేస్తుబాట్లు కల్పించి రైతులకు మరింత సులభతరం చేస్తామని తెలిపారు. ముఖ్యంగా రైతులకు భూముల విషయంలో ఎలాంటి అపోహాలు ఉండకూడదని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని చేయడమే కాకుండా అందరికీ అవగాహన కల్పించాలని మండలాల లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ చట్టం అమలులో భాగంగా ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారిని నియమించనున్నామని, అలాగే లైసెన్స్ సర్వేయర్లను కూడా నియమిస్తున్నామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా అందరికీ పారదర్శకంగా ఉండేలా ఈ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని, రైతులందరూ ఈ చట్టం పట్ల అవగాహన కల్పించుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శివన్న గూడెం రిజర్వాయర్ నిర్మిస్తే మునుగోడు నియోజకవర్గంలోని రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అంది సస్యశ్యామలమవుతుందని, అలాంటి ప్రాజెక్టును రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని, ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే తన లక్ష్యమని తెలిపారు. శివన్నగూడెం కింద నాలుగు గ్రామాలు ముంపునకు గురికాగా, 90 శాతం పురావాసం పూర్తి చేసామని, కేవలం 10 శాతం మాత్రమే మిగిలి ఉందని, 10 శాతం బాధితులకు తప్పనిసరిగా న్యాయం చేస్తామని ఆయన వెల్లడించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధరణిలో పరిష్కారం కానీ ఎన్నో సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం అవుతాయని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. గతంలో ధరణి ఉన్నప్పుడు మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకుంటే చాలా మందికి కాలేదని, కానీ ఇప్పుడు 30 రోజుల్లో మ్యుటేవేషన్ కాకుంటే 31 రోజు ఆటోమేటిక్‌గా మ్యుటేషన్ అవుతుందని తెలిపారు. భూ భారతిలో భూ సమస్యల పరిష్కారం కోసం రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని అన్నారు. రికార్డుల సవరణలు చేసే అవకాశం భూ భారతిలో ఉందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలోనే భూమిని సర్వే చేయించి మ్యాప్‌తో సహా పట్టా పాస్ బుక్‌లో ఎక్కించే విధంగా భూ భారతిలో ఉందని తెలిపారు. రైతుల భూముల సర్వే గురించి ప్రతి రెవిన్యూ విలేజ్ కి నలుగురు లైసెన్స్ సర్వేయర్లను రాష్ట్ర ప్రభుత్వం నియమించనుందని తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూముల వివరాలన్నింటినీ ఆ గ్రామ పరిధిలో ప్రదర్శించడం జరుగుతుందని, ఎవరైనా ఆ జాబితాను పరిశీలించిన తర్వాత సవరణ అవసరం ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. శివన్న గూడెం నియోజకవర్గం పునరావాస కేంద్రాల లబ్ధిదారులకు చింతపల్లిలోనే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తామని ఆమె వెల్లడించారు. డిసిసిబి అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసిలు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేలు, వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, బాలం నరసింహ, ఎమ్మార్వో శ్రీనివాసులు ,ఎండిఓ మునయ్య, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మిర్యాలగూడటౌన్, మేజర్‌న్యూస్ః ఆన్‌లైన్ ాంకింగ్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ సందీప్ అన్నారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ ఉపా'ద్యాయురాలు కె. రజితమ్మ అ'ద్యతన జరిగిన ఫైనాన్సియల్ లిటరీసై నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ాంకింగ్ వ్యవస్థపై పూర్తిగా విద్యార్థులకు, ఉపా'ద్యాయులకు అవగాహన కల్పించారు. వివి'ద రకాలైన సైబర్ నేరాల గురించి వివరింగా తెలియజేశారు. సైబర్ నేరాలు జరిగిన వెంటనే 1930కు ఫోన్ చేస్తే స్పందిస్తారని తెలిపారు. అపరిచిత వ్యక్తులు ఎవ రికి కూడా ఓటిపి,ఏటిఎం కార్డు మెంబర్లు తెలపవద్దన్నారు. జిల్లా పరిషత్ ాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులందరికి కూడా జీరో అకౌంట్‌తో ఖాతాను ఉచితంగా ఓపెన్ చేస్తామని తెలిపారు.

మన ఊరు-మన గుడి ఆధ్వర్యంలో

# చలివేంద్రం ప్రారంభం





నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : మన ఊరు-మన గుడి ఆధ్వర్యంలో దాత శ్రీరామ దాసు అనంత చారి సతీమణి కీర్తిశేషులు శ్రీరామదాసు యశోద జ్ఞాపకార్థం వారి కుమారులైన కృష్ణ చారి, వేణుగోపాల చారి సహకారంతో, వారి సమక్షంలో మండల కేంద్రమైన నేరడుగొమ్ము బస్టాండ్ దగ్గర గురువారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. దాత మాట్లాడుతూ మన ఊరు- మన గుడి ఆలోచన మా యొక్క ఆచరణతో ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించామని అన్నారు. వేసవి కాలంలో బాటసారుల దాహర్తి తీరుస్తుందని తెలిపారు. నేరడుగొమ్ము మండల కేంద్రం అయినందున ఏదైనా పని మీద వచ్చిన మండల ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమాన్ని అందరు ఉపయోగించుకోగలరని చెప్పారు. ఈ యొక్క కార్య క్రమంలో దాతలు శ్రీరామదాసు అనంతచారి, కృష్ణ చారి,మాజీ ఎంపిటీసీ గిరి యాదయ్య గౌడ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ ముక్కమల్ల చిన్న బాలయ్య గౌడ్,మన ఊరు మన గుడి కమిటీ సభ్యులు కోట్ల వెంకన్న, పల్స శంకరయ్య గౌడ్, అన్నెపురెడ్డి వెంకటయ్య, జెల్ల వెంకన్న, గిరి ఈదయ్య, ముక్కమల్ల శ్రీనయ్య,గిరి ప్రభాకర్, కోట్ల కృష్ణ, బొడ్డుపల్లి వెంకటయ్య, నెల్లికంటి బలరాం, బెజవాడ శంకరయ్య, నాగటి హరీష్, బొమ్మనోని అంజనేయులు, గిరి అంజనేయులు, ఎలిజర్ల శ్రీనయ్య, కాకునూరి రవి పాల్గొన్నారు.

# అంబేద్కర్ జన జాతరను విజయవంతం చేయాలి



చిట్యాల, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 28వ తేదీన జరిగే పూలే, అంబేద్కర్ జన జాతర ను విజయవంతం చేయాలని కెవిపియస్ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు విజ్ఞప్తి చేశారు.చిట్యాల మండల కేంద్రంలో గురువారం నాడు కెవిపియస్,ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన జన జాతర కరపత్రాలు విడుదల చేశారు.పూలే, అంబేద్కర్ జన జాతర సందర్భంగా ఆట,పాట,మాట కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.ఈ జన జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం, కెవిపియస్ రాష్ట్ర కార్యదర్శి టి స్కైలాబ్ బాబు తదితరులు హాజరై ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపియస్ మండల నాయకులు గాదె ఎల్లేష్,జిట్ట కుమార్,చింత నగేష్,జడల రాములు,రుద్రావరం లింగయ్య, యాదయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ పైళ్ల మల్లారెడ్డి 19వ వర్ధంతి






వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో అమరజీవి సుంకిశాల మాజీ సర్పంచ్ పైళ్ల మల్లారెడ్డి 19వర్ధంతి కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్యారాణి ఉపేందర్ రెడ్డి,సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి ఈర్లపల్లి నరసింహ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి పాల్గొని సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ పైళ్ల మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ పైళ్ల మల్లారెడ్డి తన తండ్రి పైళ్ల పద్మా రెడ్డి ఇచ్చిన రాజకీయ వారసత్వంతో చిన్నతనంలో పట్టిన ఎర్రజెండాను తన చివరి శ్వాస వరకు నిలిపాడని గ్రామానికి సర్పంచ్ గా నీతి నిజాయితీతో పనిచేశారని, సుంకిశాల సాంఘిక సంక్షేమ సేవా సమితి పేరుతో ఎన్నారై పైళ్ల మల్లారెడ్డి ఏర్పాటు చేసిన కళాశాల పాఠశాల భవనాలను పూర్తి చేయించడంలో కీలకంగా వ్యవహరించి గొప్ప వ్యక్తి అని అన్నారు భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగిన జీవితాంతం పేదలు, కూలీలు వ్యవసాయ కార్మికులు, వివిధ తరగతుల వృత్తిదారుల సమస్యలపై నిరంతరం పని చేశారని ఆయన స్ఫూర్తితో రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై పోరాడుతూ సుంకిశాల గ్రామ అభివృద్ధిలో అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి మల్లారెడ్డి అన్నారు ఆయన ఆశయాల కోసం సిపిఎం నాయకులు కార్యకర్తలు కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, పిఎన్ఎం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, కందడి సత్తిరెడ్డి వాకిటి వెంకటరెడ్డి, మండల సీనియర్ నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డి, కళ్లెం సుదర్శన్ రెడ్డి, కొండే కిష్టయ్య, దుబ్బ లింగం, నాయకులు పైళ్ల చిన్న మోహన్ రెడ్డి, గుర్రం బాల్ రెడ్డి, చెరుకు జంగయ్య, పోలేపల్లి పెద్ద స్వామి, కొండే మల్లయ్య,మంగ నరసింహ, మంగ పాండు, మొగిలిపాక బొందయ్య, వడ్డెమాని వెంకటయ్య, కాటేపల్లి పాండు, వెంకటేశం, మంగ ఉప్పలయ్య, బోదాసు సోములులతో పాటు గ్రామంలోని మల్లారెడ్డి అభిమానులు సిపిఎం పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు.

# మేకల నాగిరెడ్డికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల కేంద్ర పరిధిలోని వద్దిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మేకల నాగిరెడ్డి నెలరోజుల క్రిందట అకాల మరణం చెందాడు.గురువారం మేకల నాగిరెడ్డి ప్రథమ నెల మాసికం సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి వద్దిరెడ్డిగూడెం గ్రామానికి వెళ్లి మేకల నాగిరెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వేముల యాదయ్య, కూనూరి సైదిరెడ్డి,మేకల కోటిరెడ్డి, నాగిరెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు మేలుకోసమే భూ భారతి చట్టం

కలెక్టర్ ఇలా త్రిపాఠి




చండూర్, మేజర్‌న్యూస్ : రైతుల మేలు కోసం రాష్ట్రప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకురావడం సంతోషమని శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భూమికి, రైతుకు అవినాభావ సంబంధం ఉందని, భూమికోసం ప్రజా ఉద్యమాలు జరిగిన సందర్భాలు రాష్ట్రంలో ఉన్నాయన్నారు. అలాంటి గడ్డ పై రైతులకు భూమి పై హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన చట్టమే భూ భారతి అని ఆయన అన్నారు. భూ భారతి(భూమి హక్కుల చట్టం 2025) పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా గురువారం నల్గొండ జిల్లా, చండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రైతులను ఉద్దేశించి ఎమ్మెల్సీ మాట్లాడుతూ గతంలో ఉన్న ధరణి పోర్టల్ లో సాగుకాలం లేదని, పిఓబిలో భూములను నిషేధం లో ఉంచితే ఆ సమస్య పరిష్కారం కోసం హైదరాబాదులోని సిసిఎల్ఏ కి వెళ్లాల్సి వచ్చేదని, ఇది రైతులకు ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్న విషయమని, అలాగే ఒక సర్వే నంబర్లో ఏదైనా వివాదం వస్తే సర్వేనెంబర్ మొత్తాన్ని పి ఓ బి లో పెట్టేవారని తెలిపారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు నూతనంగా వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అందరితో చర్చించి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ భూ భారతి చట్టం వల్ల 90 శాతం సమస్యలు తహసిల్దార్ వద్ద పరిష్కారం అవుతాయని అన్నారు. రైతులు, ప్రజలు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మునుగోడు వంటి వెనుకబడిన ప్రాంతంలో శివన్న గూడెం రిజర్వాయర్ ఉన్నప్పటికీ గత ప్రభుత్వం డిపిఆర్ చేపట్టలేదని, ప్రస్తుత ప్రభుత్వం 1800 కోట్ల రూపాయలతో ఏదుల నుండి నీళ్ళు తెచ్చే కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ ప్రాంతానికి సాగునీరు వస్తే రైతులకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది అన్నారు. ఇంకా మరికొన్ని ప్రాజెక్టులు వచ్చేలా సాగునీటి కోసం కృషి చేస్తామన్నారు. అయితే ఇటీవల కాలంలో చండూర్ ప్రాంతానికి ఫార్మా కంపెనీలు వస్తున్నాయని, ఫార్మా కంపెనీల ఏర్పాటు వల్ల కాలుష్యం ఏర్పడి రైతులు ఈ ప్రాంతాన్ని వదిలేసి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తుందని, అందువల్ల ఇక్కడ ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ గతంలో ధరణిలో కొన్ని భూములు పిఓబి లో ఉండేవని, పిఓబి లో ఉన్న భూముల సమస్యల పరిష్కారానికి సిసిఎల్ఏ వరకు వెళ్లాల్సి వచ్చేదని, 14 నెలల తర్వాత ప్రభుత్వం జిల్లా కలెక్టర్ కు పిఓపి క్లియరెన్స్ అధికారం ఇచ్చినప్పటికీ ఎంతోమంది రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. ఒక్కోసారి సర్వే నంబర్ మొత్తం పిఓబిలో ఉండిపోయేదని, సబ్ డివిజన్ సమస్యలు వచ్చిన సర్వే నంబర్ మొత్తం పిఓబి లో ఉండేదని తెలిపారు .వీటన్నిటికీ భూ భారతిలో వెసులుబాటు ఉందన్నారు .అలాగే లే ఔట్లకు సంబంధించి పరిష్కారం, సాదా బైనామాలు పరిష్కారం కూడా భూ భారతిలో ఆర్డీవోకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఆర్ అండ్ ఆర్ కాలనీల విషయంలో ఎంజాయ్ మెంట్ సర్వే ద్వారా మోకా మీద ఉన్న వారిని నిర్ధారించి రైతులకు న్యాయం చేసే అవకాశం భూ భారతిలో ఉందని అన్నారు. రైతులు వారికి పొలానికి సంబంధించిన అన్ని రికార్డులు కలిగి ఉండాలన్నారు. మున్సిపల్ పరిధిలో ఉండే భూముల సమస్యలను సైతం భూ భారతిలో పరిష్కరించేందుకు అవకాశం ఉందన్నారు. అలాగే రికార్డులను సవరించే వేసులు బాటు భూ భారతిలో ఉందని, ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న ఆయా మండలాలలో గ్రామంలో భూముల వివరాలన్నింటిని అందరికీ ప్రదర్శించే విధంగా గ్రామపంచాయతీలో నోటీసు బోర్డులో ఉంచడం జరుగుతుందని, వీటిని ఎవరైనా చూసుకోవచ్చు అని చెప్పారు. నూటికి నూరు శాతం రైతులకు మేలు చేకూర్చే భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చింది అన్నారు. చండూరు ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ ధరణి,భూ భారతి చట్టానికి గల తేడాలను, వ్యత్యాసాలను వివరించారు. అంతకుముందు తహసిల్దార్ దశరథ్ భూ భారతి చట్టంలోని విభాగాలు, లాభాలు, ప్రయోజనాలపై అవగాహన సదస్సుకు హాజరైన రైతులు, ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ, మండల స్థాయి అధికారులు ,ప్రజాప్రతినిధులు ఈ అవగాహన సదస్సుకు హాజరయ్యారు.